# ఎక్కడ కూర్చోను?

శ్రీ క్రొవ్విడి కేశవరావు

ఆరోజున రైలుబండి అరగంట ఆలస్యము. ఝురనాఘాట్ స్టేషనులో ఆగింది. జనులు తొందరగా దిగుతూంటే, ఎక్కేవారు అంతకన్నా ఆరాట పడుతున్నారు. ఎందుకు లేదుగాని రైలు ఆలస్యంగా రావటమువల్ల, దానిని కూడదీసు కోటానికి తొందరగా బయలుదేరుతుంది. నేను ఒకపెట్టెలోకి యెక్కాను. జనం, అంతటా కిటకిట లాడుతున్నారు, అందరూ హిందువులే, మచ్చుకైనా ముసల్మాను లేడు. లెక్కబెడదామంటే, ఒక్క క్రిష్టియన్ కూడా లేడు. తలుపువేసి చోటుకోసం వెదుక్కుంటున్నా, అందరూ నాకేసి నాబట్టలకేసి చూడటము మొదలుపెట్టారు. ఖద్దరులాల్చీ, పది అంగుళాల ముతక ధోవతీ తోయున్నా; వాళ్లంతా యేమనుకున్నారోగాని వాళ్లసంభాషణ వాళ్లు మొదలుపెట్టారు. ఒకాయన కొద్దిగా జాగాయిస్తే, అక్కడ కూర్చున్నా. అందులో, కొత్తపెద్దబుఱ్ఱ ఒకాయన లెక్చరు దంచేస్తున్నాడు. "ముసల్మానులు స్వరాజ్యసంపాదనకు మనతోసహకారం చేస్తారుటండీ. ఎంతకైనా వారికేతగింది. మనదేశంలోయుంటున్నారు. ఆస్తిపాస్తులుసంపాదించుకున్నారు. మైనార్టీపార్టీగాముస్లింపార్టీని లేవదీసారు. దానినాయకుడు కొన్నాళ్లు కాంగ్రెసులో పనిచేసిన జిన్నాగారు. స్వరాజ్యం యిస్తామంటే, ఒకవేళ, మెజారిటీ హిందువులు చంపేస్తారు. మాకక్కర లేదంటారు'

'మరి గాంధీగారు హిందూముస్లింసఖ్యత అంటూ పట్టుకుని దేవుళ్లాడుతారెందుకయ్యా' అని అన్నాడొకాయన.

'ఆయనదోవెఱ్ఱి. అహింసఅంటారు. ఏవిధంగా లెక్కించినా ముస్లింములు మనకు తీరనీ అపచారం చేస్తున్నారు. వాళ్లనోళ్లు కట్టుపడేట్లుచేయాలి. దౌర్జన్యంగా నయినాసరే'

'అంతే' అని అన్నారందరూ. నేనిక ఊరుకోలేకపోయాను.

'అయ్యా మీరు హిందువులేనా' అని అడిగాను.

ఏమన్నా• పైత్యం చేసిందేమిటి, కనపడలా' అన్నాడాయన.

'కాదులెండి హిందువునకు క్షమ, ఓర్పు భూషణాలు. మన వేదాలు అవే చెప్పుతున్నాయి. మనం బుద్ధభగవానుడు జన్మించిన దేశంలో జన్మించినాము. అహింస ఉత్తమ ధర్మం. మనబోటి అల్పులికి దానిమహత్తు బోధపడదు. ఇందాక దౌర్జన్యంగానయినా సరే 'అని అన్నారు. అనవసరపుకయ్యాలు. వీరు యీమాటఅన్నారని, వారామాటనటం, ఇంకేం తగువులు, మతకలహాలు, రక్తపాతం. మీరూ, మీ తమ్ముడూ దెబ్బలాడినా, పరాయివాడొచ్చి, ఆస్తివేసుకుపోత్తోంటే, ఊరుకుంటారా? ఇద్దరూకలిసి యెదుర్కోవాలిగాని. అలాగే మనమూను' అని అన్నా. ఇంతలోకే సిగ్నల్ కనపడింది. లేచి తలుపు దగ్గఱికి వెళ్లా.

'ఏమండీ• దిగుతారా'

'కాదండీ, ఇంకో పెట్టెలో యెక్కుతా'

.... .... .... .... .... .... .... ....

రెండవ పెట్టెలోకి యెక్కా. అంతవఱకూ, మాట్లాడుకుంటున్న మున్షీలంతా కిక్కురుమనకుండా ఊరుకున్నారు, దానిండా ముస్లిములే. ఒక్కొక్కరు వేరువేరు పెట్టెలు పంచుకున్నారేమిటి? అప్పుడే పాకిస్థాన్ వచ్చినట్లుందే' అని అనుకున్నా. నావంక అనుమానదృష్టులలోచూడటం, మొదలుపెట్టారు. 'సరే పాపం, వారికెందుకు బాధ కలిగించట మనుకున్నా'. దిగుదామని లేవబోయా, కాని వారేమి మాట్లాడుకుంటారో విందామనే కుతూహలం, ఆ కార్యాన్ని అడ్డివేసింది. అదివఱకు కొన్న పత్రికమొగాని కడ్డంపెట్టి, పేపరు చదువుతున్నాననేభావం, వారికి కల్గేటట్టు నటించా. వారిక మొదలుపెట్టారు. 'అజీ, హజరత్, మన మొగలు పాదుషాల తీవి ధైర్య సాహసాలు అందరికీ తెలిసినవే. కళాభిమానులు, వారి కాలంలో యేం వచ్చిందో, భారతదేశానికి వికాసం, అంతే; మళ్లా యిప్పటివఱకూలేదు. మళ్ళా మన అధికారమే రావాలి, ఆ శోభ రావాలి కాని బమ్మకేనా సాధ్యమేనా? మన మొగలులే మన కన్యాయాలుచేసారు. కొందరు కాఫరులనందరినీ మనవాళ్ళుగౌరవించి, దయతోజూసి, యిస్లాముకు గొప్ప అన్యాయంజేసారు. మన మత ప్రచారానికి మనము నడుము కట్టకపోతే, యింకెవరు కట్టారు? బలవంతంగానయినాసరే మనమతం, యితరులు స్వీకరించేటట్టు చేయాలి. అందుకనే పైగంబర్ మహమ్మద్, యుద్ధాలుచేసారు' 'భేష్, బహుత్ఠీక్ హైజీ' అని అన్నాడొక ముసల్మాను యువకుడు.

'బాబా, చాలకాలమునుంచి మన మీ దేశంలోవున్నాము. హిందువులతోకలసి మెలసియున్నాము. వాళ్లు పరాయివాళ్లాని? అంతా కలసి యుండాలి కాని పోట్లాటలేమిటి, నాయనా' అని అన్నాడొక వృద్ధ ఫకీరు.

...ర్మవాళ్లు
...టారు. అ...నంటే,
...ఎడంగా ఉంది చూస్తే

నాకూ కొద్దిగా ఆసరాదొరికింది. "మున్షీజీ, పైగంబర్ మత యుద్ధా లెందుకు చేసాడో, తమకుతెలుసా? హిందువులంతా కాఫర్లేం. మొదట యిస్లాం మతము స్థాపింపబడనప్పుడు మీరుకూడా కాఫర్లేగా! విగ్రహారాధన చేసేవారు. తన బోధనలవినక, అజ్ఞాన తిమిరంలోపడి కొట్టుకుపోతూంటే, ఎల్లాగైనా సన్మార్గంలో పెట్టాలని, పైగంబర్, సజాతీయులతో, యుద్ధాలుచేసాడు కాని, బలవంతంగా యితర్లను తమ మతములో జేర్చమని చెప్పలేదు. మొగల్ పాదుషాలలో అక్బరువంటి వాడుండబట్టి, సామ్రాజ్యంపునాదుల్ని బలపఱచుకోగల్గింది. హిందువులదేశాన్నిపాలిస్తూ, వారియెడ సానుభూతి జూపక, సహకారంలేనిదే సామ్రాజ్యపాలన సాగదని తలచి, అక్బరు పాదుషా అలా ప్రవర్తించాడు కాని వెఱ్ఱిగాచేయలేదు. అయినా మీకున్న బుద్ధికుశలత ఆయన కెక్కడుంది. ఔరంగజేబుచే తలవల్లనేగా సామ్రాజ్యవిచ్ఛిన్నం. ఎందుకండీ యీ కయ్యాలు, సహకారంతో మన గమ్యస్థానాన్ని చూసుకోవాలిగాని' అని అన్నా. అంతా నోరు తెఱచుకొని అల్లాగే చూస్తున్నారు. ఇంతలో రైలు ఆగింది. నేను దిగుదామని బయలుదేరా. 'జనాబ్ వెడుతున్నారా'. 'అవునండీ రెండవపెట్టెలోకి యెక్కుతా'. అల్లాగేనడుస్తూ, రెండవ కంపార్టుమెంటు దగ్గఱకువెళ్ళి తలుపుమీద చెయ్యివేశా.

'ఖాళీలేదు. ఇంకోపెట్టెలోకి యెక్కు' అని గర్జించాడాయన ఆపెట్టె అంతా తమసొత్తేయని భావించిందా పార్శీకుటుంబము.

ఇంకో పెట్టెలోకి యెక్కితే జైనుడొకడు బిక్కు బిక్కుమంటూ కూర్చున్నాడు. ఎవర్లూ తోడులేరు. నన్ను చూడటంతోటే రమ్మని ఆప్యాయంగా ఆహ్వానించాడు. ఇక తన మత ప్రశంస మొదలుపెట్టాడు. వినలేక నాకూ విసుగుపుట్టింది. వాదనకు దిగుతామంటే విరక్తిగల్గింది. ఇటువంటి విపరీత భావాలతో, అజ్ఞాన మాత్సర్యాలతోవుండి, స్వరాజ్యం రమ్మంటే, యెలావస్తుందని' నిరుత్సాహ పడ్డా.


ఇంకో స్టేషనులో దిగి ప్రక్కపెట్టెలోకి యెక్కా. ఫాదరీ తన మతస్థులకు, ఊరికే నూరిపోస్తున్నాడు. వాక్ ప్రవాహ మూరికే సాగిపోతోంది.

'నేనొక సామ్యంచెపుతా వినండి. కొంతమంది ఒకవస్తువును వాంఛిస్తున్నారు. వారిలోవారికి మైత్రిలేదు. ఎప్పుడూ దెబ్బలాటలే, ఆ వస్తువు వారికెలావస్తుంది చెప్పండి. మా పాశ్చాత్య దేశాలు చూచండి, అంతా క్రిస్టియన్ మతమే. ఐకమత్యంతోయుంటారు. ఏపనినైనా సాధించకల్గుతారు. మీరంతా క్రిస్టియన్‌లు లాగ ఒకే మతస్థులైనా, లేక ఆ మతాన్ని స్వీకరించియుండినా ఐకమత్యం వల్ల సంపాదింప గల్గియుండేవారు. ఏదైనా వస్తువును కోరామంటే, దాన్ని నిలపెట్టుకోగల శక్తియుండాలి' అని చెపుతున్నాడు,

'అంతా నిజమేనండీ, మీరు చెప్పిందంతా వేదవాక్కు. తన తప్పు తాను తెలుసుకోలేక యితర్ల తప్పులెన్నుతారు, మానవప్రకృతి, ఏమండీ, మీలోకాథలిక్కులు, ప్యూరిటనులు, ప్రొటెస్టెంట్లు యెవరండీ? మీ చరిత్ర ఒకసారి పరికించండి, బయటపడుతుంది బండారం. స్వంతలోపాన్ని సవరించుకోలేక యితర్ల లోపాలనువెదకి దిద్దుకోమనటం యెంతటి మహానుభావుల సదుద్దేశమో.'

ఫాదరీగారు కిక్కురుమనలేదు. ఏదో మాట్లాడబోయి తటపటాయించాడు. ఇంతలోకే స్టేషనువచ్చింది. దిగి ప్లాటుఫారము మీద పచారుచేస్తున్నా, 'ఏ పెట్టెలో యెక్కుదామా' అని ఆలోచిస్తూ. ఇంతలో రైలు విజిలుయిచ్చింది. మళ్లా రైలుయెక్క బుద్ధి వెయ్యలేదు. అలాగే నిలబడిపోయా సిగ్నల్ ఎఱ్ఱటి దీపాన్నిచూస్తూ,

[ఆధారం: హిందీ విశ్వమిత్ర. కథ చదివి చాలరోజులగుటచే. యెక్కువ మారుల్పతో]....



చూడండి
చూపించేదు రామం.